# కోడరికం

### శ్రీ రావెళ్ల హనుమంతరావు

**1**

అమ్మా!—

ఊ.

మరే!— ..

ఏమిటి?

మరే! మన ఒదినెకు—పెరుగెయ్యకూడ దేమిటే?

కూతురు సుశీల అమాయకంగా అడిగిన యీ ప్రశ్న తల్లి బుల్లెమ్మ హృదయంలో బాణంవలె గ్రుచ్చుకుంది క్షణం సేపులో బుల్లెమ్మ కళ్లు చింతనిప్పలై పోయాయి. కోడలుకు మజ్జిగ పోసేందుకు తెచ్చి తన తపేళాను అక్కడనే పడేసి కూతురు రెక్క బట్టుకుని బడబడా అవతలకు లాక్కు పోయింది. మజ్జిగజేసే గ్రరకు చుట్టి వున్న తాడును వూడదీసి తల్లి కూతురును దండించుతోంది

అమ్మో—చచ్చిపోతానే

చావుముండా-చావు

నీకు దణ్ణపెడుతా నేవ్

దణ్ణం ఎవ్వరికి కావాలి నీదణ్ణ? కాస్త ముండకు, కూస్తముండకు అందరికీ పెద్ద పెద్ద మాటలు లోతులోతు ఆలోచనలు చావుముండ చావు

ఇక ఇలాంటి మాటలననేవ్

ఇట్లా ఎన్ని సార్లయంది? ఒకసారి పప్పులు పెట్టలేదని-మరొకసారి నెయ్యి వేయలేదని-ఇంకొకసారి చద్ది అన్నము పెట్టానని-ఇప్పుడు పెరుగెయ్య లేదని-నీ కెన్నిసార్లు బుద్ధి చెప్పాను మెత్త మెత్తగా చెబుతూంటే నెత్తి కెక్కుతూన్నావు నీరోగం ఇట్లా వదిలిస్తేనే గాని నిగ్గురాదు

కూతురు ఏడుస్తూ బ్రతిమలాడు కొంటోంది. తల్లి తిట్టుచు కొడుతోంది తల్లి బుల్లెమ్మ చల్ల కొమతాడుతో కొట్టడం-కూతురు సుశీల లబోదిబోమని యేడ్వడం-కోడలు సూరమ్మ కళ్లవెంబడి నీళ్లు గిర్రుమని తిరిగాయి ఆమె హృదయం భరించరాని దుఃఖంతో బాధపడింది మనస్సు ఆవేదనతో ఆరాట పడింది

కోడలు కింతబాధ గల్గడం అత్త తనను పెట్టుచూన్న బాధల్ని గురించిగాదు అంతకంటే కోటిరెట్లు అధికంగా తన కొరకుగాను అనవుసరంగా ఒకమాట మాట్లాడి చావుదెబ్బలు తింటూన్న సుశీలను గురించి ఆమె మనస్సు బాధపడింది మజ్జిగతో కలిపిన అన్నమును తినకుండగానే ఎంగిలి చేతిని పళ్లెములోనే కడిగేసి గబగబా అత్త దగ్గరకు పరుగెత్తి కెళ్లింది

వూరుకో-అత్తయ్యా! వూరుకో

చెప్పేవుతే మా గావునీతి అవతలకుపో తల్లీ కూతుళ్ల మధ్య నీ కెందుకు? సర్దడానికి నిన్నెవరూ రమ్మనలేదు-సుశీల వంటిమీద దబదబా మరోనాల్గు దెబ్బలు పడ్డాయి.

"ఇద్దరు మనుష్యులు తగాదాపడి కేకలేసు కొంటూన్నపుడు, వూరు కోండని చెప్పేవాళ్లుంటే ఆకేకలు ఇంకా ఎక్కువవుతాయి గొంతుగూడా పెరుగుతుంది ఏడ్చేవాళ్ల పక్కకు ఓదార్చేవాళ్లు జేరితే ఆ ఏడుపు అధికమై ఇంకా ఇంకా ఎక్కి ఎక్కి ఏడ్వడం జరుగుతుంది అట్లాగే తల్లులు పిల్లల్ని కొడుతూన్నపుడు వద్దని చెప్పే వాళ్లుంటే మరొకదెబ్బ అధికంగా వేయడం జరుగుతుంది తరువాత తల్లి మనస్సు బాధపడినా ఆసమయంలో మాత్రం మరొకదెబ్బ ఎక్కువ వేయడమే జరుగుతుంది"

బుల్లెమ్మ గూడా అలాగే చేస్తోంది కోడలు వూరుకో అత్తయ్యా అని బ్రతిమాలినకొద్దీ కూతురు సుశీలవంటిమీద మరో రెండు దెబ్బలను వేస్తోంది కోడలు కొట వద్దని చెప్పినపుడు కొట్టకుండగా మానుకుంటే తను కోడలుమాట విన్నట్లవుతుంది అంతేగాదు ఇకముందు సుశీల ఎప్పుడూ కోడలుపక్షమే వహించి వుంటుంది ఈ రెండు ఆలోచనలు మనస్సునుబట్టి బాధించుతూంటె ఆబాధనుండి ఉపశమనం పొందేందుకు కూతురును మరోరెండు దెబ్బలు వేస్తోంది

దెబ్బల బాధకు సహించలేని సుశీల నేల మీద పడిపోయింది వదినె వైపుకుజూచి బ్రతిమలాడుతోంది-

నీకు దణ్ణం ఒదినా. నన్ను బ్రతికించు ఒదినా చస్తున్నా ఒదినా చస్తూన్నా

సుశీల పల్కిన యీ పల్కులు సూరమ్మను ఆపాద మస్తకం కదిలించివేశాయి ఆమెలో నున్న కరుణారసం పిల్లుబికింది మంచులా కరిగిన ఆమె హృదయ సీమలనుండి వెలువడిన దయారసం సెలయేరులా ప్రవహించింది ప్రేమతో, దయతో, కరుణంతో పరవశురాలైన సూరమ్మ అత్తదగ్గర కెళ్లి చేయిబట్టుకుని మరొకసారి బ్రతిమలాడింది వూరుకో అత్తయ్యా—

పసివయస్సులో నుండి, మంచి బలం గలిగివున్న బుల్లెమ్మకు కోపం అధికం కాగా ఆవేశ మెక్కువై చేయిని విసురుగా విదిలించుకుంది ఆ విసురును ఆపుకోలేని కోడలు చేయి పట్టు తప్పిపోగా వెళ్లి దూరంగా క్రిందపడి పోయింది అక్కడొక చెంబు వుండడంవల్ల అది నెత్తికి తగులగా పెద్దగాయం పడింది కోడలు క్రిందపడడంతో తల్లి బుల్లెమ్మకు కూతురుపై నున్న కోపం తగ్గిపోయింది చేతిలో నున్న తాడును కూతురుపైపడేసి ఒకసారి కోడలు వైపు-మరొకసారి కూతురువైపు చురచురా జూచుకొంటూ లోపలి కెళ్లిపోయింది ఈ తొందరలో, అప్పుడున్న బుద్ధి ద్వేషంలో ఆమె కోడలుకు తగిలిన దెబ్బను

ఒక గంటలో యౌవ్వనము

**కామ స్తంభన**

ధాతుపుష్టి సంసారసుఖము నిచ్చుటలో సాటిలేనిది నిరాశచెందిన వృద్ధులయందు శక్తి ఉత్సాహము నిచ్చును రు 2 8 0

**మదన మంజరి ఫార్మసీ**

184 చైనా బజారురోడ్డు మద్రాసు

బెజవాడ—శ్రీనివాస మెడికల్ స్టోర్సు పార్కు రోడు రాజమండ్రి—ఈశ్వరదాస్ & కో మెయిన్ రోడ్డు నెలూరు: ఆర్యన్ ఫార్మసీ

గాని-ఆదెబ్బ నుండి ధారా ప్రవాహంగా ప్రవహించుతూన్న నెత్తురుగాని చూడనే లేదు తరువాత సూరమ్మ నెమ్మదిగా తనంతట తానే లేచి, పాతగుడ్డ చింపుకొని తలకు కట్టుకొన్నది

## 2

ఓర్చుకోవాలమ్మాయి ఓర్చుకోవాలి—

ఎంతకాలం ఓర్చుకోవాలి? మహా సముద్రానికైనా అవతలి ఒడ్డు వున్నట్టు భూగోళంలో కనుపించుతుంది గాని మా కష్టాలకు దరీ అంచూ కనుపించదాయె ఈవిధంగా ఇంకెన్నాళ్లని ఓర్చుకోవాలి?

కష్టాలెప్పుడూ కాపురముండవు ప్రతి మానవునకూ కష్ట-సుఖాలు కావటి కుండలన్నారు అందుచేత కష్టాలున్నంత కాలం ఓర్పు వహించాలి తప్ప నప్పుడేమి చేస్తాము?

ఏమీ చేయలేకపోతే చావటం మేలు ముక్కు మూసుకుంటే మూడు ఘడియలు పట్టదు ముష్టిబ్రతుకు

రాధ యీ మాట అనేసరికి—అన్న ఆనందరావు, భర్త దాసు ఒక్కసారి ఉలిక్కి పడ్డారు ఖంగారుతో ఒకరి మొఖం వేరొకరు జూసుకొని ఇద్దరూ కలిసి రాధ వైపుకు జూశారు రాధ మొఖం పూర్తిగా పాలిపోయింది కళ్లనుంబడి నీళ్లు కారుతూన్నాయి ఈ విషాద దృశ్యాన్ని జూసి చలితుడైన ఆనందరావు రాధను ఓదార్చబోయాడు

చదువుకున్న దానివి అనేక విషయాలు తెలిసినదానివి నీవే ఇలా అంటే ఎవ్వరేమి చెప్పగలరు? చచ్చిన తరువాత మానవులు చేసే దేముంది? బ్రతికుండగానే ఆలోచించాలి బాధల నివారణ జేసుకోవాలి జీవితాన్ని సుఖమయం గావించుకోవాలంటూ ఆనందరావు చెబుతూండగానే—

మీకేం మీరలాగే చెబుతారు ఎన్ని సార్లు! ఎన్ని బాధలు! ఒకటా? రెండా? ప్రతినిత్యము వందలకొలది బాధలు తలచుకొంటే దుఃఖం పొంగిపొరలి వస్తుంది

రాధ చీర పమిట చెంగుతో కళ్లనీళ్లు అద్దుకొంటూ చెబుతోంది

నిన్న గాక మొన్న అత్తగారితో చెప్పకుండగా చిన్నబ్బాయికి కొత్త నేయి చేసినందుకు పెద్ద రాద్ధాంతం జరిగింది పెద్దదాన్ని నేను ఎలాగో బాధలు పడుతూన్నాను తినో! తినకనో! కాలం గడుపుతూన్నాను చిన్న పిల్లాడికి నేయి చేస్తేనే తగాదా అయితే బ్రతికే దెలా? అత్తా-కోడళ్లు పోట్లాడుకొంటూంటే ఇరుగుపొరుగువాళ్లు చూసి ఏమనుకుంటారు? అత్తది తప్పని కొందరంటే 'కోడలుది తప్పని మరికొందరంటారు బాధలనుభవించుచూ, ఇరుగుపొరుగు వారితో మాటలు పడతూ ఎందుకీపాడు బ్రతుకు బ్రతకటం? పె ం

ఏమి జరిగిందో తెలుసునా? దీపావళి పండుగకుముందు పిల్లలు తింటానికని అమ్మ పంచదార లడ్డూలు జేసి పంపించింది అవి తెచ్చే సమయానికి అత్తగారు ఎదురుగుండా కనుపించే సరికి తెచ్చినవాడు వాటిని ఆమెకే ఇచ్చేశాడు ఆమె అమ్మ పంపించిన వాటి నన్నింటినీ దాచుకొని నాల్గంటే నాల్గింటిని మాత్రమే నాచేతి కిచ్చింది ఏమిటీ ఘోరం? ఇంతకంటే అన్యాయం ఏముంది? ఇక్కడ వీళ్లు వండుకున్నవి




## కొక్కోకము

24 చిత్రపటములతో 130 పేజీలుగల పెద్ద పుస్తకముధర రు 1-8-0 పోష్టుఖర్చు అ 6. రు 1-14-0 మనియార్డరుచేయవలెను వి పి లేదు జైహింద్ బుక్ డిపో, అరుణాచల మొదలివీధి, 26 బిటు మద్రాసు

సాకూ, పిల్లలకూ పెట్టరు సరే అక్కడ నుండి అమ్మ పంపించినవి గూడా అత్త గారే తీసుకోవడం ఏమిటి?

చెల్లెలు పంచదార లడ్డూలుమాట చెప్ప సరికి అన్న ఆనందరావు ఒక్కసారి తనను తానే తడివి చూసుకొన్నాడు ఈసంగతి తనకు తెలియనే తెలియదు దేన్ని గురించి ఆలోచన లోపలవున్నా అతను బయటకు గంభీరంగానే మాటాడాడు తెగవతిండి తిండిని గురించి తగాదా ఎందుకు?

నీకు తెలువగు అన్నయ్యా పిల్లల్ని పెంచేవాళ్లకు తెలుస్తాయి ఇలాంటి బాధలు ఈ అత్త దగ్గర "కోడరికం" చేసే దానికంటే? ఏ యజమాను రాలిదగ్గరైనా అంట్లు తోముకొని బ్రతకటం మేలు

రాధ యీమాట అనేరికి ఆనందరావు క్రోధంగా బావమరిది వైపుకు చూశాడు దాసు తప్పుజేసిన వానివలె తలవంచు కున్నాడు తిరిగి ఆనందరావే ప్రశ్నిం చాడు దాసూ ఈబాధల నివారణకు మార్గమే మాలోచించావు?

అది తెలియకనే అవస్థ పడుతూన్నాను పెద్దవాడవు, వ్యవహారజ్ఞానం కలవాడవు, నీవే ఏదోఒక ఆలోచన చెప్పమని దాసు అడగగానే—

ఏదైనా వ్యాపారం పెడితే ఎలా వుం టుందని ఆనందరావు ప్రశ్నించాడు

ఏ వ్యాపారం చేయగల్గు తాను? ఈ రోజుల్లో క్రొత్తగా ఏ వ్యాపారం చేయా లన్నా కనీసం పదివేల రూపాయలైనా వుండాలి ఆమాత్రం పెట్టుబడి లేనిదే వ్యాపారం సాగదు ఇంత పెట్టుబడి గావాలంటే ధనం ఎక్కడనుండి వస్తుంది?

మేము కట్నం తాలూకు ఇచ్చిన ధన మేమైంది? అసలు ఎన్మిది వేలు, వడ్డీతో పది వేలు కాలేదా?

ఇప్పుడా సొమ్మేమీ లేదు మీ నాన్న గారు అప్పుడా మొత్తాన్ని మా నాన్న చేతికిచ్చారు ఆ డబ్బును మా నాన్న తిరిగి మా చెల్లెలు వివాహ సమయంలో కట్నంగా ఇచ్చేశాడు

బాగానే వుంది ఆ సొమ్ము ఇప్పుడు అడిగితే •

అడిగేను

సమాధానమేమిటి?

పెళ్లి కావలసివున్న ఆడపిల్ల సంగతి ఆలోచించి, చిన్న పిల్లలుగానున్న ఇద్దరు తమ్ముల కేమివ్వాలో నిర్ణయించి, తన పెళ్లి నాడు తనకు కట్నంగా ఇచ్చిన ధనానికి లెక్కగట్టి దాన్ని వేరేదీసి ఆ పైన ఈ వ్యవహారం మాట్లాడ మన్నాడు

సరే తీగలాగితే డొంక కదిలినట్లుంది పోనీ ఎక్కడైనా ఉద్యోగం చేయరాదు

ఎవ్వరిస్తారు ఉద్యోగం? చదువు సామాన్యము వున్న చదువునుబట్టి నెలకు యాభై రూపాయలుగూడా ఇవ్వరు యాభై రూపాయలు లేనప్పుడు ప్రత్యేకంగా ఇతరచోట కుటుంబ ఖర్చులు గడిపే దెలాగు?

భర్త ఈమాట అనేసరికి రాధ క్రోధంగా అన్నది "అన్నిటికీ అన్ని సమాధానాలు కబుర్లు చెబుతారేగాని క్రియ ఆలోచిం చరు."

"అవును. అది యథార్థం ,ఈనాడు దేశంలో వున్నట్టి ఆర్థిక-రాజకీయ-సాంఘిక పరిస్థితుల్ని బట్టి అన్నిచోట్లా యువతీ యువకుల గతి ఇలాగే వుంది యువతీ-యువకులు, తమ తమ తలి-తండ్రులు సంపాదించిన ఆస్థి-పాస్థులమీద ఆధారపడి వున్నంతకాలం ఇలాంటి బాధలు తప్పవు ఈనాడు దేశంలో వున్న ఆర్థిక విధానం మారాలి దాని స్థానంలో నూతనంగా సామ్యవాద ఆర్థిక విధానం అమల్లోకి రావాలి ప్రతి ఒక్కరికీ పని లభించుతుందనే గ్యారంటీ వుండాలి జీవిత ఖర్చులకు సరిపడునట్లుగా వేతనాలు లభించాలి అప్పుడే యువతీ యువకులు ఆనందమయ జీవితం గడపగల్గుతారు ఇది జరగాలనుకున్నప్పుడు, ఇప్పుడు రాజకీయాధికారంలోనున్న వారు గూడా ఆ పదవుల నుండి వైదొలగిపోవాలి ఆర్థికంగానూ, రాజకీయంగానూ, సాంఘికంగానూ పెద్ద మార్పు రావాలి

అన్న ఆనందరావు చెబుతూన్న యీ మాటలు వింటూంటే వస్తూన్న నవ్వును ఆపుకొని చెల్లెలు రాధ ఇలా అంది

"బేషుగ్గానే వుంది మతాధికారులు-పీఠాధిపతులు-గురువులు తమ భక్తులకిలాంటి బోధనలే చేస్తూంటారు జపాలు చేయండి తపాలు చేయండి ఉపవాసాలుండి పూజలు పునస్కారాలు చేయండి మీ భక్తికి మెచ్చి భగవంతుడు ప్రత్యక్షమై వరాలు కోరుకొమ్మని అడుగుతాడు ఆ సమయంలో మీరు మీకు కావలసిన వరాల నడగండి అప్పుడు మీ జీవితం ధన్యత మవుతుంది మీ కోర్కెలు ఫలించుతాయి కష్టాలు అంతరించిపోతాయి"

ఇప్పుడు నీవు చెప్పేది గూడా ఇలాగే వుంది రాజకీయ విధానం మారాలి సాంఘిక విధానం మారాలి ఆర్థిక విధానం మారాలి సామ్యవాద ఆర్థిక విధానం అమల్లోకి రావాలి ఇవన్నీ జరిగినప్పుడు బాగానే వుంటుంది అంతవరకు బ్రతికే దెలాగనే నా ప్రశ్న?

రాధ యీ మాటలనగానే ఆనందరావు తన ధోరణి మార్చుకున్నాడు దాసువైపుకు జూసి కర్తవ్యాన్ని బోధించాడు •

"ఇక మరో మార్గం లేదు మీ నాన్న ఎంత ఆస్థిని ఇస్తాడో అంత ఆస్థిని వెంటనే తీసుకో మరొక వృత్తి నాలోచించుకొని స్వతంత్ర జీవితం గడిపే విధానాన్ని యోచించుకో"


త్వరలో పూర్ణారోగ్యము పొందాలంటే?

యిదే మార్గము

రస, విష, గంధకాదులు, వెగటు, వాంతి వికారములేని దివ్యౌషధము

15 రోజులలో గుణ నిరూపణ

కుష్ఠు, బొల్లి, సుఖరోగములకు

గ్యారంటీ చికిత్స

ఇంగ్లీషు, తెనుగు, తమిళం, ఒరియా భాషలలో కేటలాగులు-చితం

లక్ష్మి అండ్ కో., (రిజిష్టర్డు)

బ్రాంచిలు:

గాంధినగర్: విజయవాడ,

2/135, బ్రాడ్వే,మదరాసు,

రాజమండ్రి, కటక్-

★

హెడ్డాఫీసు

వాల్తేరు - ఆర్. యస్.

## 3

ఆనందరావు ఇంటికి వచ్చే సమయానికి భార్య తలకు కట్టు కట్టుకొని విచార వదనంతో పనిచేసుకొంటోంది ఆనందరావును చూసేసరికి సూరమ్మకు దుఃఖం పొంగి వచ్చింది కాని దాన్ని ఏ విధంగానూ బయటకు కనుపించనీయలేదు

ఆనందరావే అడిగాడు తలకు కట్టేమిటి?

సూరమ్మ పొంగి పొరలి వస్తూన్న దుఃఖాన్ని తొక్కుకొని నెమ్మదిగా సమాధానం చెప్పింది "చెంబుల బల్ల పైనుండి చెంబు పడగా దెబ్బ తగిలింది"

విచార గ్రస్తంగా నున్న వదనం, గద్గద పడుతూన్న గొంతు, నీళ్లు గ్రమ్ముతూన్న కళ్లు చూడగానే ఏదో తంతు జరిగిందనే అనుమానం ఆనందరావుకు కల్గింది అమ్మా-భార్యా ఏదో రకంగా పోట్లాడు కొని వుంటారని ఈ కట్టు అమ్మ చేసిన అఘాయిత్య ఫలితమేనని ఆనందరావుకు తెలుసు అయితే ఇది ఎలా జరిగిందో మాత్రం తనకి తెలియదు నిజం చెప్పమని భార్యను మరోకసారి గట్టిగా అడుగుదామనుకున్నాడు

ఇంతలోకే తల్లి వచ్చి పాడు కొపులు ఎప్పుడూ చెంబుల బల్ల మీదనే చస్తాయంటూ అతని ఆలోచనలకు భంగం కలిగించింది

తాను చేసిన మహాపరాధం, దాన్ని బయట పడకుండగా కోడలాడిన మహా అబద్ధం ఇవి రెండూ బుల్లెమ్మ మనస్సుకు కొంతవరకు జ్ఞానోదయాన్ని కలుగజేశాయి ఆ క్షణంలో మాత్రం ఆమె తన కోడల్ని లోలోన ఎంతో ఘనంగా పొగడుకొంది కొడుకు దగ్గర కొచ్చి అడిగింది

రాధ ఏమి చేస్తోంది?

ఇంటి పనులు చేసుకొంటోంది

ఎలా వున్నది?

ఇక్కడ వున్నట్లే వుంది

అందరూ బాగున్నారా?

మనమున్నట్లే వున్నారు

తల్లి బుల్లెమ్మ అడిగిన ప్రశ్నలకు కొడుకు ఆనందరావు వ్యంగ్యంగానూ, వెటకారంగానూ సమాధానం చెప్పి చావిట్లోకి వెళ్లాడు

ఆనందరావు చెప్పిన సమాధానాల్లో వున్నట్టి వ్యంగ్య స్వభావాన్ని తల్లి అర్థం చేసుకోలేక పోయింది అతను చావిట్లోకి వెళ్లి గొడ్లూ మేత-నీరు-నాఖర్లు చేసినపని-చేయవలసిన పనులన్నింటినీ చూసుకొని బజారు కొచ్చేసరికి పాఠశాలనుండి వస్తూన్న సుశీల కనుపించింది అన్నయ్యను చూడగానే మహా సంతోషంతో పొంగి పోతూన్న సుశీల అన్న నీవిధంగా అడిగింది

వదినె తలకున్న కట్టు చూశావా?

చూశాను గాని-దెబ్బ ఎలా తగిలింది?

సుశీల జరిగిన సంగతి అంతా చెప్పేసింది ఈ సంగతి తెలిసేసరికి ఆనందరావుకు అంతులేని కోపం వచ్చింది అయినా జరిగిపోయిన సంగతిని గురించి ఆలోచన ఎందుకనుకున్నాడు కాసేపు బజారులో కూర్చొని ఇంట్లోకి రాగానే తల్లి బుల్లెమ్మ సంతోషంతో అడిగింది

రాధ గారబ్బాయి ఎలా వున్నాడు?

బాగానే వున్నాడు

ఏమంటూన్నాడు?

అమ్మమ్మ రాలేదే మన్నాడు

నిజంగా నేనా?

నిజమేనా ఏమిటి? నాల్గురోజుల్లో పంపించుతానని చెప్పేవరకు నన్ను బాధించాడు

రాధ ఏమన్నది?

కోతల పనులు రాకముందే నిన్ను రమ్మనమంది

ఈ కబుర్లు బుల్లెమ్మకు చాలా సంతోషాన్ని కలించాయి రాధ పరిస్థితి ఇక్కడ వున్నట్లే వున్నదని ఆనందరావు చెప్పిన సమాధానాల కర్థం, రాధ ఇక్కడ తనదగ్గర వుండగా ఎలా గాగా బంగా తిరిగేదో! పని చేసో! చేయకనో! ఎంత సుఖంగా వుండేదో! ఇష్టమొచ్చిన తిండి తిని ఎంత ఆరోగ్యంగా వుండేదో! అలాగే వుందని అర్థం చేసుకొంది ఆ సంతోషంలో తన కూతురు గొప్పను గురించి-వియ్యపురాలి మంచితనాన్ని గురించి ఇరుగు పొరుగు వారి దగ్గర పొగడటం అధికమైంది త్వరలోనే కూతురు దగ్గర కెళ్తానని చెప్పుకొంటోంది

## 4

ఏమిటీ గందరగోళం? ఎప్పుడూ ఇంట్లో ఇదే గోల అయితే బయట తలెత్తుక తిరిగే దెలా? ఇలాగైతే సంసారం బాగానే వుంటుంది-రామయ్య గొంతును పెద్దదిగా చేసి ఇంటి కప్పు పెంకులు లేచి పోయేట్లు కేకలు వేస్తూన్నాడు

రామయ్య కేకలకు రత్తమ్మ సమాధానం చెబుతోంది "అవును సంసారం గుట్టుగా వుండాలనే ఇలాంటి కోడల్ని తెచ్చి నెత్తి మీద ఎక్కించావు"

"నీవూ ఒకప్పుడు కోడలివే గుర్తుంచుకో"

అవును నేనూ కోడలినే నేను మీ అమ్మ దగ్గర ఇలాగే "కోడరికం" చేశానా? అప్పటి పనులు-అప్పటి నిబంధనలు ఇప్పుడైతేనా? అలాంటి అత్తగారిదగ్గర "కోడరికం" చేయవలసివస్తే నీ కోడలు నిన్నూ నన్నూ ఇంట్లో పెట్టి బయట తాళం వేసి ఒక్కసారే నిప్పు పెట్టి పోయేది

చాల్లే సంభాషణ సరిపెట్టమని భార్యను గదమాయించి రామయ్య బయట కొచ్చేసరికి వియ్యపురాలు కనుపించింది ఇంతవరకూ ఇంట్లో జరిగిన సంభాషణను బట్టి నిజ సంగతులు వియ్యపురాలు తెల్సుకొనే వుంటుందని గ్రహించిన రామయ్య ముందుగానే అనేశాడు

ఏదో ఇంట్లో అత్తా కోడళ్లు కీచులాడుకొంటూంటే! పెద్ద దానివి సర్దుకపోక పోతే ఎలాగని అత్తనుమందలించుతున్నాను

"దానికేమి లెండని" వియ్యపురాలు సమాధానం చెప్పగానే-

కొడుకు-కోడలు అంతా బాగున్నారా? అని ఒకటి రెండు ప్రశ్నలడిగి రామయ్య బయటికెళ్లాడు

వియ్యపురాలు తెచ్చి యిచ్చిన మంచి నీళ్లు త్రాగి, ఆమె అడిగిన ప్రశ్నలకు గూడా సమాధానంజెప్పి బుల్లెమ్మ కూతురున్న గదిలో కెళ్లింది

కూతుర్ని చూసేసరికి బుల్లెమ్మ హృదయం తరుక్కుపోయింది నల్లగా వాడిపోయిన మొఖం-లోతుకుపోయిన కళ్లు-చెదరిపోయిన జుట్టు-మసిపాతవలెనున్న పాత బట్టలు-కూతురున్న దుస్థితిని పరికించే సరికి రత్తమ్మకు ఏడ్పొచ్చింది తన కొడుకు తనతో చెప్పిన మాటలకు, ఇక్కడున్న పరిస్థితులకు ఎక్కడా పోలిక పొంతనా లేనేలేదు ఆశ్చర్యంతో ఆమె కూతురు నడిగింది

ఇవ్వాళ ఇలా వున్నావేమిటి?

రోజూ ఇంతే

అయితే అన్నయ్య అలా చెప్పాడే!

ఏమని చెప్పాడు?

రాధ పరిస్థితి ఎలావున్నదంటే ఇక్కడ వున్నట్లే వున్నదన్నాడు

అక్కడ ఎలావున్నది?

ఏమిటి?

మరేమిటి అన్నయ్య అన్నది అక్కడ నీకూ, వదినెకూ ఎలావుంది? వదినెను ఎలా చూస్తూన్నావు?

కొడుకు చెప్పిన మాట కర్థం రత్తమ్మకిప్పుడు తెలిసింది అంతేగాదు తన వియ్యంకుడు భార్యను మందలించునప్పుడు నీవూ ఒకింటి కోడలివేనని చేసిన హెచ్చరిక గూడా అర్థమైంది అంతేగాదు నలభై సంవత్సరాల క్రితం తను గూడా ఒక అత్త దగ్గర కోడలుగానున్నప్పుడు అనుభవించిన "కోడరికం" బాధలు గుర్తుకొచ్చాయి. సంఘంపైన, ఆస్తిపైన అధికారం గల్గియున్న పురుషులు స్త్రీలను అణచివేస్తూంటే స్త్రీలు ఒకరినొకరు హింసించుకొనే పాడు పద్ధతి అంతమయ్యేదెప్పుడోనని ఆమె ఆలోచించసాగింది" ★